ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 165 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# జూరాల.....గరం.. గరం!

## నీటి కోసం రైతుల ఆర్తనాదం... రాజకీయ పార్టీల ఆరాటం!

## అసలు పాత్ర ఎవరిది? ప్రజలకు తెలియాలి...?

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**



జూరాల ప్రాజెక్టు ఇప్పుడు కేవలం ఒక నీటి ప్రాజెక్టు కాదు... పాలమూరు రైతు జీవితానికి సంబంధించిన ప్రశ్నగా మారింది. పంట చేతికొచ్చే దశలో సాగునీటి కోసం రైతులు ఆందోళనకు దిగడం, ప్రాజెక్టు వద్ద ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటం, రైతులతో పాటు రాజకీయ నాయకులను పోలీసులు అడ్డుకోవడం... ఇవన్నీ జూరాల నీటి సమస్యను మరోసారి రాజకీయ కేంద్రబిందువుగా మార్చాయి.

కానీ ఇక్కడ అసలు ప్రశ్న ఒక్కటే....?
రైతుకు నీరు ఎందుకు అందడం లేదు?
దీనికి బాధ్యత ఎవరిది?
నిజంగా నీరు లేదా? ఉన్న నీటిని విడుదల చేయడం సాధ్యం కాదా?
లేక జూరాల నీరు కూడా రాజకీయాల మధ్య చిక్కుకుపోయిందా?
రైతు ముందా... రాజకీయ పార్టీ ముందా?

సెప్టెంబర్ 19న రైతులు జూరాల ఎడమ కాలువ రెగ్యులేటర్‌ను తెరిచి నీటిని విడుదల చేసుకునే ప్రయత్నం చేశారు. అధికారులు దాన్ని మూసివేశారు. సెప్టెంబర్ 21న రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు ప్రాజెక్టు వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొందరు రైతులు, రాజకీయ నాయకులను అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.

ఇక్కడ రాజకీయ పార్టీల పాత్రను కూడా ప్రజలు ప్రశ్నించాల్సిందే.?

రైతు సమస్యపై రాజకీయ పార్టీలు మాట్లాడటం తప్పు కాదు. కానీ రైతు కన్నీటిని రాజకీయ మైలేజీ కోసం ఉపయోగిస్తున్నారా? లేక సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పోరాడుతున్నారా? అన్నది ప్రజల పరిశీలనకు వదిలేయాలి.

బీఆర్‌ఎస్ ఏమంటోంది?

బీఆర్‌ఎస్ నాయకులు జూరాలలో నీరు ఉన్నప్పటికీ రైతులకు విడుదల చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కేటీఆర్ తక్షణమే నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నీటి కోసం ఆందోళన చేస్తున్న నాయకులను, రైతులను అరెస్టు చేయడం సమస్యకు పరిష్కారం కాదని ఆయన విమర్శించారు.

అయితే ప్రజల ముందున్న మరో ప్రశ్న...?
బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జూరాల ఆయకట్టు, నిల్వ సామర్థ్యం, అదనపు రిజర్వాయర్ల విషయంలో తీసుకున్న నిర్ణయాలు ఏమిటి?

ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు, గత ప్రభుత్వ రికార్డులు రెండింటినీ ప్రజల ముందుంచి చర్చ జరగాలి. కేవలం "వాళ్ల తప్పు" అని చెప్పడం వల్ల రైతుకు నీరు రాదు.

కాంగ్రెస్ ప్రభుత్వ వాదన ఏమిటి?

ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పరిస్థితి నీటి కొరత, తక్కువ ఇన్‌ఫ్లోలు, తాగునీటి అవసరాలు, వాతావరణ పరిస్థితుల కారణంగా ఏర్పడిందని చెబుతోంది. మంత్రి జూపల్లి కృష్ణారావు గత ప్రభుత్వం తగిన నీటి నిల్వ సామర్థ్యాన్ని సృష్టించలేదని ఆరోపించారు. జూరాలలో పూడిక పేరుకుపోయిందని, తాగునీటి అవసరాల కోసం నీటిని కాపాడాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు.

అదే సమయంలో ప్రభుత్వం నీటిని ఇన్‌ఫ్లోలు, సాంకేతిక అంచనాల ఆధారంగా విడుదల చేస్తున్నామని గతంలో స్పష్టం చేసింది.

అయితే ప్రభుత్వానికి కూడా ప్రజలు అడగాల్సిన ప్రశ్నలు ఉన్నాయి:
రైతుల పంట పరిస్థితిని ముందుగానే ఎందుకు అంచనా వేయలేదు?
ఎంత నీరు అందుబాటులో ఉంది?
తాగునీటికి ఎంత అవసరం?
సాగునీటికి ఎంత ఇవ్వగలరు?
ఎంత నీరు ఎక్కడికి విడుదల చేశారు?
ఈ లెక్కలన్నీ ప్రజలకు బహిరంగంగా చెప్పాలి.

జూరాల సామర్థ్యం ఎంత?

కృష్ణా నది ఆధారంగా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు సుమారు 9.65 ఏటీజ పూర్తి నిల్వ సామర్థ్యం ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా సుమారు 1.03 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుంది.

అందుకే జూరాలలో నీటి నిర్వహణ నిర్ణయం అంటే కేవలం ఒక గేటు తెరవడం, మూయడం కాదు.

వేలాది రైతుల పంటలు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి, దిగువ ప్రాంతాల నీటి లభ్యత---అన్నీ దానితో ముడిపడి ఉన్నాయి.

బీజేపీ పాత్ర ఎక్కడ?

జూరాల నీటి విడుదల విషయంలో బీజేపీ నాయకులు కూడా రైతుల డిమాండ్‌కు మద్దతు తెలిపినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

అయితే ఇక్కడ కూడా ప్రజల ప్రశ్న అదే....!
ఆందోళన సమయంలో మద్దతు ఇవ్వడం మాత్రమేనా?
లేక కేంద్ర స్థాయిలో తెలంగాణ కృష్ణా జలాల హక్కుల కోసం శాశ్వత పరిష్కారం సాధించే ప్రయత్నం చేస్తారా?

రాజకీయ పార్టీ ఏదైనా సరే---రైతు సమస్యపై ఫోటోలు, ప్రకటనలు, ధర్నాలతో పాటు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలి.

కమ్యూనిస్టు పార్టీల పాత్ర కూడా ఉంది

జూరాల ఆయకట్టు రైతుల ఆందోళనలో సి పి ఐ (ఎం)ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టినట్లు వార్తలు వచ్చాయి.ఇది ఒక ముఖ్యమైన అంశాన్ని చూపుతోంది---జూరాల సమస్యను కేవలం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్ రాజకీయంగా చూడటం సరిపోదు.

రైతు సంఘాలు, ప్రతిపక్షాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సాగునీటి నిపుణులు---అందరూ కలిసి నీటి లెక్కలను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

అసలు లెక్క బయటకు రావాలి

ఇప్పటి జూరాల వివాదంలో అత్యంత ముఖ్యమైనది రాజకీయ ప్రసంగం కాదు... నీటి లెక్క.
ప్రాజెక్టులో ప్రస్తుతం ఎంత నీరు ఉంది?
ఎంత నీరు ఉపయోగించగల స్థితిలో ఉంది?
తాగునీటికి ఎంత కేటాయించాలి?
సాగునీటికి ఎంత విడుదల చేయవచ్చు?
కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లోలు ఎంత వస్తున్నాయి?
ఎంత నీరు దిగువకు విడుదలవుతోంది?
ఎంత నీరు ఆవిరైపోతోంది?
పూడిక కారణంగా అసలు నిల్వ సామర్థ్యం ఎంత తగ్గింది?

ఈ వివరాలను ప్రభుత్వం ప్రతిరోజూ ప్రజలకు బహిరంగంగా ప్రకటిస్తే రాజకీయ అనుమానాలకు చాలా వరకు తెరపడుతుంది.

నిన్న అధికారంలో ఉన్నవారు... నేడు ప్రతిపక్షంలో ఉన్నారు

ఇది రాజకీయాల్లో కొత్త విషయం కాదు.
అధికారంలో ఉన్నప్పుడు ఒక పార్టీ తన నిర్ణయాలను సమర్థిస్తుంది.
ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత అదే నిర్ణయాలను ప్రశ్నిస్తుంది.
అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షాన్ని నిందిస్తారు.
ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారాన్ని నిందిస్తారు.
కానీ ఈ రెండు వాదనల మధ్య---
రైతు మాత్రం తన పొలంలో నిలబడి ఆకాశం వైపు చూస్తున్నాడు.
ఇదే జూరాల సమస్యలో అత్యంత బాధాకరమైన దృశ్యం.

రాజకీయాలకు నీరు... రైతుకు కన్నీరు కాకూడదు

రాజకీయ పార్టీలు రైతు సమస్యపై పోరాడటం ప్రజాస్వామ్యంలో అవసరమే.
కానీ ఆ పోరాటం రైతు కోసం కావాలి---పార్టీ ప్రచారం కోసం కాదు.
అలాగే ప్రభుత్వం కూడా ప్రతిపక్షం ఆందోళన చేస్తోందని రైతుల సమస్యను చిన్నచూపు చూడకూడదు.
రైతులు గేట్లు తెరవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?
ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.
గతంలో సరైన నీటి నిల్వ వ్యవస్థ ఎందుకు ఏర్పాటు కాలేదు?
దానికి గత పాలకులు సమాధానం చెప్పాలి.
కేంద్రం, రాష్ట్రం, అంతర్రాష్ట్ర జల వివాదాల విషయంలో రాజకీయ పార్టీలు కలిసి ఎందుకు ఒకే స్వరం వినిపించలేకపోతున్నాయి?
దానికి అన్ని పార్టీలూ సమాధానం చెప్పాలి.

ప్రజలు తెలుసుకోవాల్సిన నిజమైన విషయం జూరాల సమస్యను కేవలం
"కాంగ్రెస్ తప్పు"
లేదా
"బీఆర్‌ఎస్ తప్పు"
అని రెండు రంగుల్లో చూపిస్తే అసలు సమస్య కనిపించదు.

ఇది సంవత్సరాలుగా కొనసాగుతున్న నీటి నిర్వహణ, ప్రాజెక్టుల ప్రణాళిక, నిల్వ సామర్థ్యం, వర్షపాతం, ఇన్‌ఫ్లోలు, ఆయకట్టు అవసరాలు, అంతర్రాష్ట్ర జల రాజకీయాలు---అన్నింటి కలయిక.

అందుకే ప్రజలు కూడా పార్టీ జెండాలను పక్కన పెట్టి ఒక ప్రశ్న అడగాలి:
"మాకు ఎవరి మీద నిందలు వద్దు... మా పంటకు నీరు ఎలా వస్తుందో చెప్పండి!"

చివరగా...
జూరాల గేట్ల ముందు ఇప్పుడు కేవలం నీరు నిలిచిలేదు...
రైతు ఆవేదన నిలిచింది.
ప్రభుత్వ నిర్ణయానికి పరీక్ష నిలిచింది.
రాజకీయ పార్టీల నిజాయితీకి పరీక్ష నిలిచింది.

రాజకీయ పార్టీలు రైతు సమస్యను తమ బల ప్రదర్శనకు వేదికగా కాకుండా, శాశ్వత నీటి పరిష్కారానికి వేదికగా మార్చగలిగితేనే ప్రజలకు ప్రయోజనం.

లేకపోతే ప్రతి వర్షాకాలంలో ఇదే కథ...
నీరు వస్తే రాజకీయ ప్రచారం...
నీరు తగ్గితే రాజకీయ ఆరోపణలు...
రైతు పంట ఎండితే మాత్రం
అతని నష్టానికి ఎవరు బాధ్యత?
జూరాల ప్రశ్న ఇదే.
సమాధానం మాత్రం రాజకీయ పార్టీల నుంచి కాదు... వారి చర్యల నుంచి రావాలి.
చెప్పాల్సింది చాలా ఉంది...
చూడాల్సింది ఇంకా మిగిలే ఉంది...



### జూరాల ఆయకట్టుకు సాగునీటి విడుదలకై

# ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష**

**కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి నీటి విడుదల సాధించేలా ప్రణాళికలు**

**రైతులెవరూ ఆందోళన చెందవద్దు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

దశలవారీగా నీటి విడుదలకి చర్యలుమహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని జూరాల ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జూరాల ప్రాజెక్టుకు అవసరమైన నీటిని ఎగువ ప్రాంతాల నుంచి విడుదల చేయించే దిశగా కర్ణాటక ముఖ్యమంత్రి, నీటి వనరుల శాఖ మంత్రి డి.కె. శివకుమార్ తో మాట్లాడి, నీటి విడుదల ఒప్పందానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రైతుల పంటలను కాపాడుకోవడమే ప్రాథమిక ధ్యేయంగా ప్రభుత్వం ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరుల ఆధారంగా దశలవారీగా సాగునీరు విడుదల చేసేందుకు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు మరియు గద్వాల ప్రాంత అన్నదాతలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం అన్ని విధాలా రైతాంగానికి తోడుగా ఉంటూ సాగునీరు అందేలా బాధ్యత తీసుకుంటుందని నాయకులు భరోసా ఇచ్చారు.



### ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై

# రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష

**ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది : రేవంత్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్టు రేవంత్ వెల్లడి**

**విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్య**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు. అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల ..మిగతా 2లో



# హైదరాబాద్‌లో భారీ వర్షం

**తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన**

2లో..

**ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 20 జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక**

**అధికారులను అప్రమత్తం చేసిన సీఎం**

### గ్రాడ్యుయేట్ ఎన్నికల

# కసరత్తు షురూ

**కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల**

**పదవీకాలం ముగియనున్న సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న**

**ఓటరు నమోదు చేయించిన అభ్యర్థులకే విజయం ఖాయం !**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి వటరీగింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల చేశారు. ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ..మిగతా 2లో





### ఆదిలాబాద్ రిమ్స్‌లో

# అగ్ని ప్రమాదం

2లో..

**మూడుకు చేరిన మృతుల సంఖ్య**

## హైదరాబాద్‌లో
# భారీ వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సహాయక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# 3.48 కోట్ల మందికి సన్న బియ్యం

**మొదటి పేజీ తరువాయి...**

మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహార నిధులను బడ్జెట్ అడ్డంకులు లేకుండా నేరుగా 'గ్రీన్ ఛానెల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని, అందుకే పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల
# కసరత్తు షురూ

**మొదటి పేజీ తరువాయి...**



ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ కావడంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన మైలురాయి. సెప్టెంబర్ 28న విడుదల కానున్న పబ్లిక నోటీస్, ఫారం-18 ద్వారా ఓటర్ల నవటరీదు ప్రారంభం కావడం. గతంలో ఎంతమంది ఓటర్లు నవటరీదై ఉన్నప్పటికీ, గ్రాడ్యుయేట్ స్థానాల నిబంధనల ప్రకారం పాత ఓటర్ల జాబితా రద్దవుతుంది. ప్రతిసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. నవంబర్ 6 వరకు ఫారం-18 స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అంటే, దాదాపు 7 లక్షల మందికి పైగా ఉండే అవకాశం ఉన్న పట్టభద్రుల ఓట్లలో.. ఎవరు ఎక్కువ మంది నిజమైన మద్దతుదారులను ఫారం-18 నింపి ఓటర్లుగా నవటరీదు చేయించగలుగుతారో, వారికే పోలింగ్ రోజు సగం విజయం ఖాయమవుతుంది.ఈసారి పట్టభద్రుల సమరం చతుర్ముఖ పోటీని తలపిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, డిఏ, పెన్షన్ అంశాలను ప్రధాన ప్రచారాస్త్రాలుగా మార్చుకుని నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లను ఆకర్షించేందుకు ప్లాన్ చేస్తోంది. తమ బలాన్ని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ యంత్రాంగం క్షేత్రస్థాయి వరకు ఫారం-18 దరఖాస్తులను చేరవేసి రికార్డు స్థాయిలో ఓటర్లను నవటరీదు చేయించే పనిలో పడింది. అటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఇది అతిపెద్ద అగ్నిపరీక్ష. అసెంబ్లీ, లోకసేభ ఎన్నికల తర్వాత గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలులో జాప్యం వంటి అంశాలను లేవనెత్తి విద్యావంతులను తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. గతంలో గెలిచిన మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ సీటును నిలబెట్టుకోవడంతో పాటు నల్గొండ-వరంగల్-ఖమ్మంలోనూ బలమైన పోటీ ఇచ్చేందుకు కేటీఆర్, హరీష్ రావులు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేసి ఓటర్ల నవటరీదు బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగిస్తున్నారు.మరోవైపు హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ పట్టభద్రుల స్థానాల్లో బీజేపీకి సంప్రదాయంగా బలమైన ఓటు బ్యాంకు ఉంది. విద్యావంతులు, ఐటీ నిపుణులు, ఆర్ఎస్ఎస్ అనుబంధ వర్గాల్లో ఆ పార్టీకి మంచి పట్టు ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న మైలేజ్‌తో పాటు రాష్ట్ర సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ అర్బన్ ప్రాంతాల్లో అత్యధికంగా ఆన్‌లైన్ ద్వారా ఓట్లను నవటరీదు చేయించే వ్యూహంతో బీజేపీ సమాయత్తమవుతోంది. దీనికి తోడు తీన్మార్ మల్లన్న, ఇతర స్వతంత్ర, యువజన సంఘాల నాయకులు బరిలోకి దిగుతుండటంతో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి 'అభ్యర్థి ఇమేజ్' ఎంత ముఖ్యవటరీ.. 'ఓటర్ల నవటరీదు డిజైన్' అంతకంటే వెయ్యింతలు ముఖ్యం. డిగ్రీ సర్టిఫికేట్లు సేకరించి, గెజిటెడ్ అటెస్టేషన్ చేయించి, గడువులోగా ఫారం-18 అధికారులకు చేరేలా ఏ పార్టీ యంత్రాంగం నెట్‌వర్క్‌ను పక్కాగా నడుపుతుందో ఆ పార్టీయే మార్చి 2027 పట్టభద్రుల పోరులో విజేతగా నిలుస్తుంది.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో
# అగ్ని ప్రమాదం

### మూడుకు చేరిన మృతుల సంఖ్య

**ఆదిలాబాద్ సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణాల సంఖ్య మూడుకు చేరుకుంది. పొగ వ్యాపించి శ్వాస ఆడక ఇబ్బంది పడుతూ ఇచ్చోడకు చెందిన ఓ శిశువు మృతి చెందగా.. మరికొందరిని మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరో శిశువు మృతి చెందింది. తాజాగా ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెర గ్రామానికి చెందిన కుమ్ర శెకుబాయి దినేష్ దంపతుల 15రోజుల నవ జాత శిశువు సైతం చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు.అగ్ని ప్రమాదం జరగగానే తమ శిశువును బయటకు తీసుకొని రాగా శ్వాస ఆడక మృతి చెందిందని, ఆపై వారు తమ గ్రామానికి తిరిగి వెళ్లారు. వారి స్వగ్రామమైన గిన్నెర గ్రామానికి చేరుకోగా ఈ విషయం తెలుసుకొని అధికారులు రిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు వారిని ఓ వాహనంలో మృతి చెందిన శిశువును తీసుకొని రిమ్స్ ఆసుపత్రికి బయలుదేరారు. ఈ అగ్ని ప్రమాదంలో గాయపడిన, అస్వస్థతకు గురైన మరికొందరు చిన్నారులు పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు.

# మహంకాళి నగర్‌లో గత 15 రోజులుగా నీటి కష్టాలు అనుభవిస్తున్న స్థానిక ప్రజలు

### త్రాగునీటి సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**



అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్, శంశిగుడా ప్రధాన రహదారి పక్కన హెచ్పి పెట్రోల్ పంప్ వెనకాల మంజీర నీరూ పదిహేను రోజులుగా రాక తీవ్ర ఇబందులు పడున్నామని స్థానికులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడికి వెళ్లి సంబంధిత మేనేజర్ కు కాల్ చేసి లైన్ మన్ దిశల్ ను పిలిచి దగ్గరుండి నీటిని విడుదల చేయించారు. ఈసందర్భంగా జిల్లా గణేష్ లైన్ మన్ దిశల్ తో మాట్లాడుతూ గత నెల క్రితం కూడా ఇలాగే చేశావని అప్పుడు డీజిఎం, మనేజర్ కు కాల్ చేయడంతో సమస్యను పరిష్కరించబడింది.కానీ మల్లి ఇప్పుడు పునరావృతం కావడం మంచిది కాదని, స్థానికులు నీటి విడుదల విషయంలో కాల్ చేసిన సరియైన సమాధానం ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని, ప్రవర్తన మార్చుకొని నీటి విడుదల విషయంలో ఎలాంది అలసత్వం ప్రదర్శించకుండా వారికి కేటాయించిన సమయంలో నీటిని విడుదల చేయాలని, లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే గాంధీ పిర్యాదు చేసి చేర్యాతీసుకునే విదంగా చేసుకోవద్దని హెచ్చరించారు.



# హైదర్‌నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వాటర్ వర్క్స్ సమీపంలో టాటా మ్యాజిక్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణలి మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చలపతిరావు ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుల్ల సోమయ్య పటేల్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగరావు, నరేష్ , జానయ్య, మహిపాల్, గుద్దేటి వెంకన్న పటేల్, ప్రశాంత్ రెడ్డి, అశోక్ పటేల్, యాకయ్య పటేల్, ఉపేందర్ పటేల్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి రోడ్ నెం.5లో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి రోడ్ నంబర్ 5లో వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక నాయకులు, ప్రముఖులు కొండల్, రాజి రెడ్డి, నలిని కుమార్, కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన (మహా అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ సిద్ధిబుద్ధుల ప్రదాత అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కొండల్ కి, ఉత్సవ కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్, గోపాల్ కృష్ణ, నీరజ్ కుమార్,స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబానికి భాస్కర్ నాయక్ అండ

### విద్యార్థుల పాఠశాల ఫీజుల కోసం 40 వేల ఆర్థిక సహాయం

**జడ్చర్ల, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)లి**



జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని పలుగుట్ట తండాకు చెందిన జటావత్ రఘు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబ పెద్దను కోల్పోయిన విషయం తెలుసుకున్న జర్పుల భాస్కర్ నాయక్ స్పందించి, వారి పిల్లల చదువుకు అవసరమైన ఖర్చును తానే భరిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ మేరకు విద్యార్థుల పాఠశాల ఫీజుల కోసం మొత్తం రూ.40 వేల సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం జేబీఎన్ యువసేన సభ్యుల ద్వారా తొలి విడతగా రూ.20 వేల పాఠశాల ఫీజును చెల్లించారు. మిగిలిన రూ.20 వేల మొత్తాన్ని కూడా త్వరలోనే చెల్లిస్తానని భాస్కర్ నాయక్ హామీ ఇచ్చారు.ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి, పిల్లల చదువుకు ఆర్థిక సహాయం అందిస్తున్న భాస్కర్ నాయక్‌కు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా సహాయం చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



# ఆల్విన్ కాలనీలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న జగదీశ్వర్ గౌడ్, పట్వారి శశిధర్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని "పలు గణేష్ మండపల" కమిటీ సభ్యులు, కాలనీవాసుల ఆహ్వానంమేరకు ముఖ్య అతిథులుగా "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు, భక్తులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నిమజ్జనం సమయంలో కుడా తగిన జాగ్రత్తలు తీస్కొని సురక్షితంగా ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువ నాయకులు,కాలనీవాసులు, మహిళలు, భక్తులు, టీం పట్వారీ, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా నాయినేని చంద్రకాంత రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

వివేక నంద నగర్ డివిజన్ యువ నాయకుడు ఎన్ చంద్రకాంతరావు జన్మదినం సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చంద్రకాంత్ కి శాలువా తో సన్మానం చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జె పురంధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రకాంతరావు ఇలాంటి జన్మదిన వేడుకలు 100 వసంతాలు జరుపుకోవాలని దీవిస్తూ ప్రజలలో ఎల్లవేళలా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ ఉండాలని, వారికి భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉండాలని ఎల్లప్పుడూ ప్రజలతో కలిసిమెలిసి చిరునవ్వుతో ఉండాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సూర్యనారాయణ, నాని, సంజీవరెడ్డి తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గణనాథుడు సేవలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి

### పలు మండపంలో ప్రత్యేక పూజలు...అన్నదాన కార్యక్రమం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు వినాయక మండపాల వద్ద నిర్వాహకుల పిలుపు మేరకుభరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి మంగళవారంసందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండప నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతోపాటు, ప్రజల్లో ఐక్యత, సోదర భావాన్ని, సేవాస్ఫూర్తిని పెంపొందింప చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేశ్వర్ రావు, బాబు, నరేష్ కుమార్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ కా రాజా ఘన వినాయకుడిని దర్శించుకున్న పట్నం మహేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మూసాపేట్‌లోని కా రాజా ఘన వినాయకుడిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, చిన్నూ పాషా, మల్లేష్ యాదవ్, నయీమ్, మొహ్సిన్, అమీర్, జుబేర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు


బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం గణనాధుని నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


బుద్వేల్ సాయి కృష్ణ కాలనీ లో నిమజ్జన ఊరేగింపు లో డప్పుల దరువు


బుద్వేల్ ఓంకార భజన మండలి వినాయకుని నిమజ్జన ఊరేగింపు లో పాల్గొన్న భక్తులు


లక్ష్మీగూడ హనుమాన్ దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని లడ్డు ను రూ. 3.51 లక్షలకు వేలం పాటలో తీసుకున్న కాశమోని లక్ష్మణ్ ముదిరాజ్


లక్ష్మీ గూడ కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును రూ. 2.05 లక్షలకు వేలం పాటలో తీసుకున్న ఆడికె వినయ్. చిత్రం లో ఆడికె మారెప్ప , ఆడికె అర్జున్ లు

**బుద్వేల్, సెప్టెంబరు 22 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మంగళవారం గణనాధుల నిమజ్జనోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. పత్తికుంట, పల్లెచెరువు లలో తొమ్మిది రోజులు పూజలందుకున్న మహా గణపతులను భక్తులు ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. దారిపొడవునా పాటలు, నృత్యాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గం రహదారులు కళకళలాడాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరుగకుండ చూడాలని అధికారులను కోరారు. రాజేం ద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్లు వెంకటేశ్, శ్రీనివాస్, రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు బి సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి లు వారి అధికార బృందంతో ఏర్పాట్లు చేశారు. విద్యుత్, జలమండలి, జీహెచ్ఎంసీ, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. పత్తికుంట వద్ద నిమజ్జన ఊరేగింపు లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై.శ్రీధర్, కో కన్వీనర్ ఈ వేణుగోపాల్, జి బాబురావు లు దగ్గరుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు.


బుద్వేల్ ఓంకార భజన మండలి వినాయకుని లడ్డును రూ 67 వేలకు వేలం పాటలో తీసుకున్న పెండ్యాల వెంకటేష్



పత్తికుంట వద్ద నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ హైదర్ గూడ డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి


పత్తి కుంట వద్ద వినాయక నిమజ్జన వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ డివిజన్ మాజీ ఆర్డీవో సురేష్ పొద్దార్, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై శ్రీధర్ లు


శివరాంపల్లి లో అన్న ప్రసాద కార్యక్రమం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పి అర్చన జయ ప్రకాష్

## ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో నాసిరకం భోజనం

**ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం నాణ్యతపై జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు**

**విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలి: ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, అధ్యక్షుడు భరత్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ( ప్రాక్టీసింగ్ స్కూల్)ను ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళ వారం సంద ర్శించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న భోజనం, త్రాగునీటి సౌక ర్యాల గురించి వివరాలు తెలుసుకు న్నారు. ఈ సంద ర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ...విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతగా లేదని, నాసిరకం భోజనం అందించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు.అలాగే అన్నం సరిగ్గా ఉడకకపోవడంతో పాటు నాణ్యత లేని కూరగాయల వలన విద్యార్థులు తినలేకపోతున్నారని,విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా అధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లో మొండి వైఖరి చూపుతున్నారని, కావున విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు,శరత్, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కేటింగ్‌లో గద్వాల చిన్నారుల ప్రతిభ

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**


స్కేటింగ్ లో ప్రతిభ చాటిన చిన్నారులను అభినందిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన గద్వాల క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అభినందించారు.జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.మంగళవారం ఐడీఓసీ ఛాంబర్ నందు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన సోల్ స్పోర్జ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ --2026 రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో గద్వాల జిల్లాకు చెందిన చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచిన విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తమ తల్లిదండ్రులు, కోచ్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ను మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాలను తెలియజేశారు.అండర్--6, అండర్--8, అండర్--10 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో షేక్ అతిక సామీన్ కాంస్య పతకం,హన్విక,సాంధిత్య,అయ్యోరు అభిమన్యు వెండి పతకాలు సాధించి జిల్లాకు పేరు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్,చిన్న వయస్సులోనే స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.స్కేటింగ్ క్రీడకు అవసరమైన రింక్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ రాజు,తల్లిదండ్రులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. చిన్న వయస్సులోనే క్రీడలపై ఆసక్తి పెంపొందించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోచ్ రాజు,తల్లితండ్రులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీగూడ కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాట

**రూ.2,05,000లకు పోటీపడి లడ్డూను దక్కించుకున్న ఆడికే వినయ్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్22(ప్రభాత)**

లక్ష్మీగూడలోని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది.వినాయకుడి లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు,స్థానికులు పోటీపడి వేలం పాటలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆడికే అర్జున్ కుమారుడు ఆడికే వినయ్ రూ. 2,05,000లకు పోటీపడి లడ్డూను దక్కించుకున్నారు.లడ్డూ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక,సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.లడ్డూ వేలం పాటకు స్థానికులు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.వినాయక ఉత్సవాల సందర్భంగా కృషి యూత్ అసోసియేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.



## జూరాల కుడి కాలువకు సాగునీరు విడుదల చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు సాగునీరందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ధరూర్ మండలం జూరాల ప్రాజెక్టు వద్ద రేవులపల్లి, బీంపురం గ్రామాలకు చెందిన రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుంచి పంటలు ఎండిపోతున్నాయి సాగు నీరందించాలని కోరిన తెలంగాణ ప్రభుత్వం, అధికారులు ఏమాత్రం కనికరించడం లేదని ఆరోపించారు. రైతులు పంటల కోసం రోడెక్కి ధర్నాలు చేపడుతుంటే అధికారులు స్పందించక కాలయాపన చేస్తున్నారని మండిపడారు. అధికారులు నీళ్లు విడుదల చేస్తామని 48 గంటలు గడిచిన కూడా కనికరం చూపెట్టకపోవడంతో సాగు చేసిన పంటలకు సాగు నీరందక ఎండిపోయే పరిస్థితి నెలకొందని, రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి జూరాల కుడి కాలువకు సాగు నీరందించాలని డిమాండ్ చేశారు.


కాటేదాన్ చౌరస్తాలో గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న డి ఈ రత్నాకర్ రావు

## గణేష్ నిమజ్జనంలో మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

**విద్యుత్ డి ఈ రత్నాకర్ రావు**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

గణేష్ నిమజ్జన వేడుకల్లో మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డి ఈ పి రత్నాకర్ రావు సూచించారు. మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ చేపట్టిన ప్రజాపాట కార్యక్రమంలో భాగంగా కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో క్షేత్రస్థాయిలో ఆయన సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు. అదేవిధంగా గణేష్ మండపాల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై మండపాల నిర్వాహకులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి రత్నాకర్ రావు మాట్లాడుతూ... విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. డివిజన్ పరిధిలో వారానికి రెండు రోజులు విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రాజారావు. విద్యుత్ సిబ్బంది కృష్ణారెడ్డి , రియాజ్, రామ్ రెడ్డి, శివారెడ్డి, అర్జున్,మండప నిర్వాహకుడు సానం నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు మైలార్‌దేవ్‌పల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**



మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో గణేష్ ప్రతిమల ఊరేగింపులో ఇబ్బందులు లేకుండా చేపట్టనున్న పనుల కోసం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.గణేష్ ఫ్రీ పాస్ కోసం 11 మీటర్ల పోల్ ఏర్పాటు నిమిత్తం ఫీడర్‌పై కొద్దిసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అబ్దుల్లా కాలనీ ఫీడర్ పై ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు మొఘల్ కాలేజ్, అబ్దుల్లా కాలనీ, పటేల్ నగర్, హరిజన్ బస్తీ, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## సెల్ ఫోన్ కోసం తోపులాట

**బుద్వేల్, సెప్టెంబరు 22 (ప్రభాత ఉదయం) :**


న్యాయవాదితో వాగ్వివాదంకు దిగిన అత్తాపూర్ పోలీసులు

నిజామాబాద్ నుంచి బహదూర్ పుర కబేళా కు ఓ డీసీఎం లో ఎద్దుల లోడ్ వస్తుండగా కొందరు ఫిర్యాదు చేయగా అత్తాపూర్ పోలీసులు ఎద్దుల లోడ్ తో ఉన్న డీసీఎం ను సోమవారం రాత్రి స్వాధీనం చేసుకుని డ్రైవర్ అశ్వన్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న డ్రైవర్ అశ్వన్ ను విడి పించుకు పోవడానికి ఓ మహిళ, పురుష న్యాయవాదులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. వారి వెంట ఉన్న మరొక వ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఉన్న ఎద్దుల డీసీఎం డ్రైవర్ కు ఏదో ప్యాకెట్ ఇవ్వబోతుండగా అక్కడున్న పోలీసులు నివారించారు. దానిని అక్కడే ఉన్న పురుష న్యాయవాది అక్యూబ్ తన సెల్ పోన్ లో చిత్రీకరించడానికి ప్రయత్నించగా పోలీసులు నివారించి సెల్ఫోన్ ను లాక్కోవడానికి ప్రయత్నించారు. ఈ సంఘటన లో లాయర్ కు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఆ సంఘటన ను మహిళా న్యాయవాది తన ఫోన్ లో చిత్రీకరించడానికి ప్రయత్నిం చగా ఆమె వైపు ఓ కానిస్టేబుల్ వస్తుండటంతో ఆమె నావైపు రావద్దు అంటు గట్టిగా అరవడం కనింపిం చింది. ఈ విషయం సోషల్ మీడియా లో రావడంతో చర్చనీయాంశంగా మారింది. అయితే సోమవారం రాత్రే న్యాయవాదులు, పోలీసులతో రాజీ కుదుర్చుకుని వెళ్లిపోయారని, సమస్య ఏమీ లేదని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య తెలిపారు.


హిందీ చేతన మాసం లో పాల్గొన్న ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి

## కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే వారికి హింధిలో కార్యకలాపాలు నిర్వహించడం తప్పనిసరి

**బుద్వేల్, సెప్టెంబరు 22 (ప్రభాత ఉదయం)**

భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో నడపబడుతున్న జాతీయ స్థాయి సంస్థలలో తప్పనిసరిగా హింధీ భాషలో కార్యకలాపాలు జరిగేలా చూడాలని రాజేం ద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి అన్నారు. ఐఐఎంఆర్ లో మంగళవారం హింధీ చేతన మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా డాక్టర్ సి తారా సత్యవతి మాట్లాడుతూ, సంస్థ కార్యకలాపాలలో హింధీ ఎక్కువగా వాడే విదం గా ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలన్నారు. అనంతరం ఆమె హింధీ బాష ను వాడతాం అంటు సంస్థ లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐఐఎంఆర్ పరిపాలనాధికారి పి.శివప్రసాద్, హింది సెల్ ఇంచార్జి డాక్టర్ జిను జాకబ్, సంస్థకు చెందిన షేక్ రుక్మాన్, డాక్టర్ మహేశ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఐఐఎంఆర్‌లో చిరుధాన్యాలపై సాంకేతిక దినోత్సవం

**బుద్వేల్, సెప్టెంబరు 22 (ప్రభాత ఉదయం)**


ఐఐఎంఆర్‌లో శాస్త్రవేత్తలు

రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) మంగళవారం పరిశ్రమ పరిశోధన సంబంధాలను బలోపేతం చేయడం కోసం చిరుధాన్యాలపై సాంకేతిక దినోత్సవం (శ్రీ అన్న) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం జరిగింది. ఐఐఎంఆర్ లో చేపడుతున్న మెరుగైన చిరుధాన్యాల రకాల సాంకేతికలు, అధునాతన పరిశోధనా సౌకర్యాలను, పారిశ్రామిక భాగస్వాములకు, ఇతర భాగస్వాములకు ప్రదర్శించడానికి ఈ సదస్సు ఉపయోగపడేదిగా ఉందని తెలిపారు. ఫెనోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, టిష్యూకల్చర్, జీనోమ్ సీక్వెన్సింగ్, జీనోమ్ ఎడిటింగ్, వ్యాధి నిర్ధారణ నర్సరీ వంటి సం స్థల్లోని అధునాతన సౌకర్యాలు, సహకార పరిశోధన, విశ్లేషణాత్మక సేవలకు అవకాశాలను కల్పిస్తాయని డాక్టర్ సి తారా సత్యవతి తెలిపారు. కార్యక్రమంలో ఐఐఎంఆర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి అమసిద్ధ, డాక్టర్ జె స్టాన్లీ పాల్గొన్నారు.

# నిబంధన విస్మరిస్తూ ఏదోచ్ఛగా వినియోగం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 22 (ప్రభాత ఉదయం):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గరిష్టంగా పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం కూరగాయల మార్కెట్ నుండి కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారులు, హోటల్లో, రెస్టారెంట్లు ,టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లలో, నిబంధన విస్మరిస్తూ యదేచ్ఛగా వినియోగిస్తున్నారు,

**దేనికి ఎన్ని రోజులు సమయం**

నిత్యం ఉపయోగించే కూరగాయలు మట్టిలో కలిసి పోవాలంటే నెల రోజులు, అరటి తొక్క 24 రోజులు, చెరుకుప్పి 60 రోజులు, కాగితపు కవరు రెండు నెలలు, దూది ఐదు నెలలు, దారం 14 నెలలు, సిగరెట్ పీక ఏడాది, లెదర్ షూ 25 నుంచి 45 ఏళ్లు, నైలాన్ గుడ్డ నలభై సంవత్సరాలు, అల్యూమినియం డబ్బాలకు 80, సంవత్సరాలు పడుతుంది. ప్లాస్టిక్ మాత్రం మట్టిలో కలిసిపోవడానికి దాదాపు 1000 సంవత్సరాలు పడుతుంది .ఇది అనేక అనర్థాలకు దారి తీస్తుంది.

**నిషేధం అమల్లో ఉండి నాలుగేళ్లు అవుతున్న**

కేంద్ర అటవీ పర్యావరణ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర




ప్రభుత్వం 2022 జూలై 1 నుంచి ప్లాస్టిక్ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

120 మైక్రాండ్ల కవర్లను వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ అమ్మకం వాడకాన్ని నిషేధించింది.

నాలుగేళ్లుగా నిషేధం అమల్లో ఉండగా మార్కెట్లో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపిస్తుంది.

**జరిమానా విధించిన కనిపించని మార్పు**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో నాలుగేళ్లుగా తనిఖీలు చేస్తున్నారు ఒక్కో దుకాణానికి 500 నుంచి 5000 వరకు జరిమాన విధిస్తున్నారు

ఇప్పటివరకు 3.08 లక్షలకు పైగా వసూలు చేసి కేసులు సిఫార్సులు చేసిన వ్యాపారులో ఎలాంటి మార్పు రావడం లేదు.

**దావతులన్నీ ప్లాస్టిక్ తోనే**

చిన్న పెద్ద ఏ వేడుక జరిగినా ప్లాస్టిక్ వస్తువులు వాడడం సర్వసాధారణం అయిపోయింది వేడుకలు జరిగే సమయంలో నీళ్ల సీసాలు గ్లాసులు మిఠాయి, గిన్నెలు వంటివి భారీ నిలువలు బయటకు వస్తున్నాయి కొన్ని చోట్ల నిర్వాహకులు రీసైకిలింగ్ కి తరలిస్తుండగా మరికొందరు ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీల్లో వేయడం చెత్తలో కలిపి ఇవ్వడం జరుగుతుందిపండగే ఏదైనా ప్రజల దావతులకు వెనక్కి తగ్గడం లేదు అందులో గ్లాసులు ప్లేట్లు ఇతర వస్తువులన్నీ ప్లాస్టిక్ తో కూడినవే ఉన్నాయివిచ్చలవిడిగా ప్లాస్టిక్ విక్రయ వినియోగం,నగరపాలికలు 2 పురపాలికలు 13,ఇళ్ల సంఖ్య 3,50,113.ప్రథమిక అంచనాప్రకారం రోజుకు వ్యర్థాల్లో వచ్చే ప్లాస్టిక్ 48 మెట్రిక్ టన్నులుఏటా ఒక మనిషి సగటున వాడే ప్లాస్టిక్ 11 కిలోలు వినియోగం.

# ఫీజులు పెంచడంలో వేగం.. సదుపాయాలు కల్పించడంలో నిద్ర!

### స్పోర్ట్స్ అథారిటీ స్విమ్మింగ్ పూల్ నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం

### రూ.600 ఫీజు నుంచి రూ.4,500కు పెంపు.. పూల్‌లో మాత్రం పచ్చబడిన నీళ్లు, పనిచేయని ఫిల్టర్లు!

**శేరిలింగంపల్లి ,సెప్టెంబరు 22, (ప్రభాత ఉదయం)**

క్రీడాకారుల నుంచి ఫీజులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ.. వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు కనిపించడం లేదు? అన్న ప్రశ్న ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. క్రీడలను ప్రోత్సహించాల్సిన స్పోర్ట్స్ అథారిటీ పరిధిలోని స్విమ్మింగ్ పూల్ నిర్వహణ అధ్వానంగా మారడం క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ఒకవైపు క్రీడా మైదానాలు, స్టేడియంల వినియోగ ఫీజులను భారీగా పెంచుతూ జీవో 214 ద్వారా క్రీడాకారులపై ఆర్థిక భారం మోపాలని చూస్తున్న అధికారులు.. మరోవైపు అదే స్థాయిలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంలో మాత్రం విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పది రోజులు కూడా సరిగ్గా పనిచేయని పూల్!**

సెప్టెంబరు నెల ప్రారంభమై 22 రోజులు గడుస్తున్నా.. స్విమ్మింగ్ పూల్ సరిగ్గా పనిచేసిన రోజులు కనీసం పది రోజులు కూడా లేవని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూల్‌లోని ఫిల్టర్లు పనిచేయకపోవడంతో నీరు పచ్చగా మారిపోయింది. నీటి శుద్ధీకరణ, ఫిల్టర్ల మరమ్మతులు వంటి కనీస చర్యలు కూడా చేపట్టకపోవడం అధికారుల నిర్వహణ తీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. శిక్షణ కోసం ప్రతిరోజూ పూల్‌కు వచ్చే క్రీడాకారులు, విద్యార్థులు గంటల తరబడి ఎదురుచూసి నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఫీజులు మాత్రం సమయానికి చెల్లించాలి.. కానీ శిక్షణకు అవసరమైన పూల్ అందుబాటులో ఉంటుందా లేదా అన్నది మాత్రం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు క్రీడాకారులు వాపోతున్నారు.



**'మా చేతుల్లో ఏమీ లేదు' అంటున్న కోచ్‌లు**

పూల్ నిర్వహణపై కోచ్‌లను ప్రశ్నిస్తే.. బాధ్యత పూర్తిగా స్పోర్ట్స్ అథారిటీ అధికారుల పరిధిలోనే ఉందని, తమకు సంబంధం లేదన్నట్టుగా సమాధానాలు ఇస్తున్నారని క్రీడాకారులు చెబుతున్నారు. పూల్ ఎప్పుడు సిద్ధమవుతుందో.. ఎప్పుడు శిక్షణ ప్రారంభించాలో అధికారులే చెప్పాలని కోచ్‌లు పేర్కొంటున్నారు. దీంతో అసలు నిర్వహణ బాధ్యత ఎవరిది? క్రీడాకారుల సమస్యలకు సమాధానం చెప్పేది ఎవరు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**బడ్జెట్ భారీగా.. సౌకర్యాలు మాత్రం దయనీయం!**

క్రీడల అభివృద్ధికి భారీ బడ్జెట్, క్రీడా విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుండగా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలకు రూ.600గా ఉన్న ఫీజును ఏకంగా రూ.4,500 వరకు పెంచే నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు.. ఆ ఫీజుకు తగ్గట్టుగా సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదన్నదే క్రీడాకారుల ప్రశ్నిస్తున్నారు.

వేల రూపాయల ఫీజులు చెల్లించి శిక్షణ పొందేందుకు వచ్చే వారికి పచ్చబడిన నీళ్లు, పనిచేయని ఫిల్టర్లు, అనిశ్చిత శిక్షణ ఎదురైతే.. క్రీడలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందని క్రీడా ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు.

**క్రీడాకారుల బాధ కనిపించదా?**

క్రీడాకారులకు స్విమ్మింగ్ పూల్ అంటే కేవలం ఒక ఈత కొలను కాదు.. వారి శ్రమకు, భవిష్యత్తు ఆశలకు వేదిక. రోజూ గంటల తరబడి సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని కలలు కనే విద్యార్థులకు శిక్షణా వసతి అందుబాటులో లేకపోవడం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫీజులు పెంచే ముందు క్రీడాకారుల పరిస్థితిని ఒక్కసారి చూడాలి ఉత్తర్వులు ఇచ్చే ముందు మైదానాల్లోని వాస్తవ పరిస్థితిని ఒక్కసారి పరిశీలించాలి అని వారు కోరుతున్నారు.

**'క్రీడలు అందరికీ.. మైదానాలు అందరికీ' అన్న మాట ఆచరణలో ఎక్కడ?**

"క్రీడలు అందరికీ.. మైదానాలు అందరికీ" అనే నినాదం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని క్రీడా సంఘాలు, క్రీడాకారులు కోరుతున్నారు. కేవలం ఫీజుల పెంపు, ఆదాయంపై దృష్టి పెట్టకుండా ముందుగా సౌకర్యాలు కల్పించి, తర్వాతే ఫీజుల గురించి మాట్లాడాలి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి!**

స్విమ్మింగ్ పూల్ ఫిల్టర్లను వెంటనే మరమ్మతు చేసి, నీటిని పూర్తిస్థాయిలో శుద్ధి చేసి, పూల్‌ను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అలాగే జీవో 214 ద్వారా పెంచిన ఫీజులపై పునరాలోచన చేయాలని, క్రీడాకారులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు. క్రీడాకారుల చెమటను ఫీజుల రూపంలో లెక్కించే ముందు వారి కన్నీటిని కూడా అధికారులు చూడాలి. మైదానాలు, స్విమ్మింగ్ పూల్‌లు ఆదాయ వనరులు కాదు.. ప్రతిభను తీర్చిదిద్దే వేదికలు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక క్రీడాకారుడి సాధన ఆగిపోకూడదు.. ఒక విద్యార్థి కల చెదిరిపోకూడదని సగటు క్రీడా అభిమానాలు అభిప్రాయం పడుతున్నారు. ఇప్పటికైనా స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు స్పందించి స్విమ్మింగ్ పూల్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, పెంచిన ఫీజులపై పునఃసమీక్ష చేయాలని క్రీడాకారులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.




# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే: అదనపు కలెక్టర్ పాండు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

### 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పటాన్‌చెరు,సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని, నవ సమాజ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు పేర్కొన్నారు. పటాన్‌చెరు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా నిరంతరాయంగా గురుపూజోత్సవం నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్‌ను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) రోహిణి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రోత్సాహానికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో తీవ్ర సమస్యగా మారిన మత్తు పదార్థాల అనర్థాలపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించగా, తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రదర్శనకు ఎమ్మెల్యే రూ. 26 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ వేడుకల్లో అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫతేనగర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

### జవహర్ నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3--4 వేల మందికి అన్నప్రసాద వితరణ

### గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ పాత్రికేయుడు ఆర్.కే. రాజు పటేల్

**ఫతేనగర్ సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులోని జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు 3 వేల నుంచి 4 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప భజన సంకీర్తన గాయకుడు , సీనియర్ పాత్రికేయుడు ఆర్.కే. రాజు పటేల్ కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్.కే. రాజు పటేల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

**35 ఏళ్లుగా సంప్రదాయంగా అన్నసంతర్పణ......**

జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రజలందరికీ అన్నప్రసాదాన్ని అందిస్తూ గణనాథుడి ఆశీస్సులు పొందడం తమ సంప్రదాయంగా కొనసాగుతోందన్నారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సందడిగా సాగింది. జవహర్‌లాల్ కాలనీ వాసులతో పాటు ఫతేనగర్, పరిసర ప్రాంతాల ప్రజలు కూడ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌లాల్ కాలనీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. మురళి ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కే. లింగం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి యు. రవి, సీనియర్ సలహాదారు ఎం. వెంకటేష్, కార్యనిర్వాహక సభ్యులు కే. రాము ముదిరాజ్, కే. అంజి ముదిరాజ్, కే. శ్రీనివాస్ చారి, ఎం. దుర్గ ప్రసాద్, కే. శ్రీనివాస్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలి

### కలెక్టర్ కుష్బూ గుప్త

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

మహిళలు తమలోని నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకుంటూ, పరస్పర సహకారంతో ముందుకు సాగి ఆర్థిక స్వావలంబన సాధించాలని కలెక్టర్ కుష్బూ గుప్త పిలుపునిచ్చారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ ఫస్ట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మంగళవారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో మహిళలు, విద్యార్థులకు అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ఐదు విభాగాల్లో ఉచితంగా అందిస్తున్న శిక్షణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, శిక్షణ ద్వారా వారికి కలిగే ప్రయోజనాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాసరెడ్డి చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కళారూపాలను ఆమె తిలకించారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ రూపొందించిన కళాకృతులను చూసి కలెక్టర్ వారిని అభినందించారు.మహిళలు శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. మహిళల ఆర్థిక సాధికారతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.



# కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా గణనాథుడి పూజలు

### విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సకల శుభాలు కలగాలి: డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

### గణనాథుడి పూజ, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్. వెంకటేష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

కాటేదాన్ డివిజన్ పరిధిలో ని పలు గణేష్ మండపంలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మంగళవారం డివిజన్ పరిధిలోని ఆయా గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తో కలిసి కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కాటేదాన్ డివిజన్ వినాయక కమిటీ సభ్యులు వారి ఆహ్వానం మేరకు గణనాథుడికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అయినారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీవాసులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... ప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు."విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సకల శుభాలు కలగాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. గణేష్ నవరాత్రి వేడుకలు మనలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయి" అని తెలిపారు.అనంతరం భక్తాదుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్ భక్తులకు కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు.ఈ కార్యక్రమంలో వినాయక మండపం కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# భారీ వర్షంలో హైడ్రా మాన్సూన్ సిబ్బంది సేవలు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 22( ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలో భారీ వర్షాల కారణంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థలో ఏర్పడిన ఆటంకాలను హైడ్రా మాన్సూన్ సిబ్బంది తొలగించారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ, వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు చేపట్టారు. వర్షపు నీటి కాలువలు, డ్రైనేజీలలో పేరుకుపోయిన మట్టి, చెత్తాచెదారం తదితర అడ్డంకులను తొలగించి నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టారు. భారీ వర్షంలోనూ విధి నిర్వహణలో వెనుకడుగు వేయకుండా ప్రజల రక్షణ, వర్షపు నీటి పారుదల కోసం హైడ్రా మాన్సూన్ సిబ్బంది చేసిన సేవలను స్థానికులు అభినందించారు.



# రాష్ట్ర స్థాయిలో సత్తా చాటండి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### సంగారెడ్డి జిల్లా కబడ్డీ క్రీడాకారులకు సూచన

పటాన్ చెరు, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం): రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు ప్రతిభను చాటుకుని ప్రథమ స్థానాన్ని సాధించే దిశగా సమష్టి కృషి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు ప్రోత్సాహం అందించడం ద్వారా జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 26, 27, 28 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా..వేములవాడ కేంద్రంగా జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్స్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జూనియర్స్ కబడ్డీ జట్టు కోసం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ శిబిరాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, వారి ఫిట్‌నెస్, ప్రాక్టీస్ విధానం, కోచ్‌ల మార్గదర్శకాలను ఆయన స్వయంగా పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడి పోటీలకు వారి సన్నద్ధత, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రత్యర్థి జట్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు శారీరక ధారుఢ్యంతో పాటు వ్యూహాత్మకంగా కూడా సిద్ధం కావాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కబడ్డీ మన దేశ సాంప్రదాయ క్రీడల్లో ఒకటని, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ క్రీడ ద్వారా వెలుగులోకి వస్తున్నారని అన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణ, పట్టుదల, జట్టు సమన్వయంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ లో సంగారెడ్డి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పోటీలకు ముందు ప్రతి క్రీడాకారుడు తన సామర్థ్యంపై పూర్తి నమ్మకంతో ఉండాలని, జట్టు సభ్యుల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. క్రీడలు కేవలం పోటీ కోసం మాత్రమే కాకుండా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా కోచ్‌లు, నిర్వాహకులు, క్రీడాకారులు ఎమ్మెల్యేకు శిబిరం నిర్వహణ, శిక్షణా కార్యక్రమాల వివరాలను వివరించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు క్రీడాకారులు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ జాతీయ జట్టు మాజీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ అంతిరెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, వెంకటేష్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి గౌతమ్, జూనియర్స్ కోచ్ పండు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైనవిద్యార్థి ఏం పవిత్ర

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర జూనియర్ బాలికల ఫుట్ బాల్ జట్టు తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ లో సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 5 వరకు జరిగే జూనియర్ బాలికల జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ కోసం 20 మంది సభ్యులతో కూడిన తెలంగాణ జట్టును ప్రకటించింది. ఇందులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఏం పవిత్ర ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జహూరుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ స్రవంతి , ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు



# గణనాథుడి నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు

**ప్రశాంతతే లక్ష్యం.. భద్రతే ప్రథమం**

**465 మంది అదనపు పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు**

**స్టేషన్ల వారీగా పరిస్థితిపై సీపీ రమేశ్ సమీక్ష**

**శేరిలింగంపల్లి : సెప్టెంబరు 22, (ప్రభాత ఉదయం)**



నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ ఇతర అధికారులు..

గణనాథుడి నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా సురక్షితంగా ముగిసేలా సైబరాబాద్ పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్‌స్టేషన్ల వారీగా నిమజ్జనాల పరిస్థితి భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ నిర్వహణ, అదనపు బలగాల మోహరింపు తదితర అంశాలపై సీపీ సమీక్షించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు పూర్తయిన గణేశ్ విగ్రహాల నిమజ్జనాల సంఖ్య, ఇంకా నిమజ్జనం కావాల్సిన విగ్రహాల వివరాలను సీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ రద్దీ, వాహనాల పార్కింగ్, మార్గాల మార్పు తదితర సమస్యలపై క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### రద్దీపై నిఘా.. సమస్య వస్తే తక్షణ స్పందన

ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు. ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా చిన్న సమస్య తలెత్తినా అది పెద్ద ఇబ్బందిగా మారకుండా ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని వెంటనే మోహరించాలని అధికారులను ఆదేశించారు.

### మహిళలు.. చిన్నారులు.. వృద్ధులపై ప్రత్యేక దృష్టి

నిమజ్జన ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ సూచించారు. తోపులాటలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బారికేడ్లు, పోలీసు సిబ్బంది మోహరింపు తదితర చర్యలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. భక్తిశ్రద్ధలతో జరిగే గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తయ్యేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి. సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి" అని సీపీ డా. ఎం. రమేశ్ స్పష్టం చేశారు.

### 465 మంది అదనపు పోలీసు బలగాలు

నిమజ్జనాల భద్రత కోసం సైబరాబాద్ కమిషనరేట్‌కు ఇతర జిల్లాలు, పోలీసు యూనిట్ల నుంచి మొత్తం 465 మంది అదనపు సిబ్బందిని రప్పించారు. రెండు దశల్లో ఈ బలగాలు సైబరాబాద్‌కు చేరుకున్నాయి. తొలి దశలో 189 మంది, రెండో దశలో 276 మంది అదనపు పోలీసులు అందు బాటు ఉన్నారని వివరించారు.

వీరిలో 5 మంది ఏసీపీలు, 6 మంది. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, 18 మంది ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, 99 మంది ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుళ్లు, సుమారు 250 మంది కానిస్టేబుళ్లు, 11 మంది మహిళా కానిస్టేబుళ్లు, 74 మంది హోంగార్డులు ఉన్నట్లు సీపీ వివరించారు.

### నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు

అదనపు పోలీసు బలగాలను నిమజ్జన మార్గాలు, నిమజ్జన కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద మోహరించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతలు, ప్రజల భద్రతకు వీరిని వినియోగిస్తున్నారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు నిరంతర నిఘా కొనసాగనుందని సీపీ తెలిపారు.

### పోలీసులకు సహకరించాలి

నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు, ట్రాఫిక్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సీపీ కోరారు. వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలిపివేయాలని, నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని పోలీసులను సంప్రదించాలని కోరారు. సమన్వయం.. అప్రమత్తత.. ప్రజల భద్రత లక్ష్యంగా నిమజ్జనాలు పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సీపీ రమేశ్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎంసీ కమిషనర్ సృజన, జాయింట్ సీపీ సుప్రీత్ సింగ్, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాసరావు, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



శంషాబాద్ వివేకానంద నగర్ లో జరుగుతున్న శ్రీ విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్న విద్యుత్ ఆర్ ఆర్ జోన్ సీఈ గోపయ్య, ఎస్ ఈ రవి ప్రసాద్, డి ఈ రత్నాకర్ రావు

# శంషాబాద్ వివేకానంద నగర్‌లో ఘనంగా శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు

**శ్రీ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న విద్యుత్ ఆర్ ఆర్ జోన్ సి ఈ ఎల్ గోపయ్య**

**శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: ఎస్ ఈ రవి ప్రసాద్**

**హిందూ వికాస్ కమిటీ భక్తి కార్యక్రమాలు అద్భుతం: డి ఈ రత్నాకర్ రావు**

**శంషాబాద్, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

శంషాబాద్ పట్టణ కేంద్రంలోని వివేకానంద నగర్ లో హిందూ వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మంగళవారం టిజిఎస్పీడీసీఎల్ ఆర్ ఆర్ జోన్ సి ఈ ఎల్ గోపయ్య, ఎస్ ఈ రవి ప్రసాద్, డి ఈ రత్నాకర్ రావు, ఏ డి ఈ రమేష్ లు ఉత్సవాలలో పాల్గొని విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సి ఈ ఎల్ గోపయ్య మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని ఈ సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ ఈ రవి ప్రసాద్ మాట్లాడుతూ... గణనాథుడి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఉత్సవాలకు హాజరైన డి ఈ రత్నాకర్ రావు మాట్లాడుతూ... వివేకానంద నగర్ లోని హిందు వికాస్ గణేష్ కమిటీ చేపడుతున్న భక్తి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. కాలనీ లో విద్యుత్తు మౌలిక సదుపాయాలు ఆధునికరించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ లు గోపి నాగమణి, నాగరాజ, అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాష, ఉద్యోగులు సుధా పరిమళ, కాంట్రాక్టర్ వాసుదేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గణనాథునికి 108 రకాల ప్రసాదాల సమర్పణ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 22 (ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అది నేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విఘ్నేశ్వరుని అంటే సకల బాధల నుండి విముక్తి కల్పించేవాడని విఘ్నాలను తొలగించి చక్కని విద్యను ఉజ్వలమైన భవిష్యత్తును అందించేవాఢని గణనాథునినవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చివరి రోజులో భాగంగా మహాగణపతికి సుమారు 108 రకాల ప్రసాదాలతో మహా ప్రసాదాం సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందిస్తుందని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గణనాథునికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు చెప్పారు. గణనాథునికి ఇష్టమైనటువంటి ఉండ్రాళ్ళు, మోధకాలు, గారెలు, పులిహోర, పెరుగన్నం, సిరా, పొంగలి, పాయాసం, గుడాలు, అటుకులు ఉ తదితర ప్రసాదాలను తయారు చేసి, అదే విధంగా పలు పండ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వారు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా వివిధ రకాల ప్రసాదాలుగణనాథునికి ఇష్టమైన ఫలహారాలను సమర్పించాలని మరియు ఉత్తమంగా ఎదిగాలని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా స్వామి వారికి మహాహారతి ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో పోలీస్ నిర్బంధాలా?

**బీజేపీ యువనాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి నిలదీత**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జూరాల ప్రాజెక్టు ముట్టడి పిలుపు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ముందస్తు అరెస్టులు చేపట్టింది. అందులో భాగంగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డిలను పోలీసులు తమ గృహాల్లోనే ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బిజెపి యువ నాయకురాలు డి.కె. స్నిగ్ధ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజఙ్జయులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులను వారి నివాసాల్లోనే హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డి.కె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని చెప్తున్న ప్రభుత్వం, పోలీస్ పహారాలు , నిర్బంధాలతో పాలన సాగించడం ఏంటని ప్రశ్నించారు. "ప్రజా ప్రభుత్వం" అని బీరాలు పలికే నాయకులు, ప్రతిపక్షాల గొంతు నొక్కేలా ఆంక్షలు విధించడం వారి బలహీనతకు నిదర్శనమని నిలదీశారు. రైతుల సమస్యలపై, ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమను అరెస్టులతో భయపెట్టలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. వెంటనే జూరాల కుడికాలువకు సాగు నీరందించాలని వారు డిమాండ్ చేశారు.



# బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాలాపూర్, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

బాలాపూర్ శ్రీ విఘ్నేశ్వరుడిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నియోజకవర్గ నాయకుల త కలిసి దర్శించుకున్నారు. మంగళవారం గణేష్ మండపం నిర్వాహకుల ఆహ్వానం మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ దర్శించుకుని రాష్ట్ర ప్రజలు విగ్నేశ్వరుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు . ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గే చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ని నియమించిన సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న బాలాపూర్ గణేష్ మండపం నిర్వాహకులను అభినందించారు. ఈ ఏడాది బాలాపూర్ గణేష్ మండపాన్ని పూరీ జగన్నాథ ఆలయ నమూనాలో ప్రత్యేకంగా రూపొందించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎన్. ధనుంజయ, దూడల వెంకటేష్, బొబ్బిలి శేఖర్, ముదిరాజ్ మహేందర్ రెడ్డి, జీవన్ గౌడ్, లక్ష్మారెడ్డి, జగదీష్, శేఖర్, పవన్, రాము, విజయ్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా యోగా, వాకథాన్ కార్యక్రమాలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 22(ప్రభాత ఉదయం)**

11వ ఆయుర్వేద దినోత్సవం--2026 కార్యక్రమాలలో భాగంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యోగా అవగాహన , సాధనా కార్యక్రమంతో పాటు విద్యార్థినులతో వాకథాన్ నిర్వహించారు. ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి క్రాంతి గద్వాల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులకు యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో యోగా పాత్ర, రోజువారీ జీవితంలో యోగాసనాలు , ప్రాణాయామాన్ని అలవర్చుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వం యోగా--ఆయుర్వేదంపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో వాకథాన్ నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవి నాయక్ సర్, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, మల్టీజోన్--××, తెలంగాణ విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిలో యోగా ప్రాధాన్యతను వివరించి, వారికి విలువైన సూచనలు మరియు అవగాహనను అందించారు. కార్యక్రమంలో ఆర్ట్ ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్‌సీ ఎస్. లక్ష్మి, ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్లు శ్వేత, మధు, భీమేష్ పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహోరుద్దీన్ , పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. యోగా సాధన, అవగాహన కార్యక్రమం మరియు వాకథాన్‌తో కూడిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. 11వ ఆయుర్వేద దినోత్సవం--2026 సందర్భంగా ఆయుర్వేదం, యోగా ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# మెగా ఎన్విరాన్మెంట్ సర్వీస్ వీక్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 22 (ప్రభాత ఉదయం)**

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి ఆధ్వర్యంలో మెగా ఎన్విరాన్మెంట్ సర్వీస్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమం కరీంనగర్ లోని డా. భాస్కర్ మాడెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. లయన్స్ జిల్లా గవర్నర్ మోర భద్రేశం ఆధ్వర్యంలో మెగా ఎన్విరాన్మెంట్ సర్వీస్ వీక్లో భాగంగా రేకుర్తి కంటి ఆసుపత్రి ఆవరణలో 300 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి ఏ టి ఏరియా లీడర్ ఆవుల గోపాల్ రావు మల్టిపుల్ డిస్ట్రిక్ట్ జి ఎస్ టి కో ఆర్డినేటర్ తీగల మోహన్ రావు , మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ సింహరాజు కోదండరాములు, అతిథిగా జిల్లా అటవీ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి ఏ టి ఏరియా లీడర్ గోపాల్ రావు మాట్లాడుతూ లయనిజం అంటే కేవలం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా ప్రపంచంలో మానవ మనుగడ ఉండాలంటే ప్రతి ఒక్కరూ చెట్టును నాటి, ఆ చెట్టును పెంచి రానున్న యువతరానికి కానుకగా అందజేయాలని కోరారు. జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు చెట్లు నాటుటకు తీసుకున్న చొరవ చాలా అభినందనీయమని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రానున్న వారం రోజులు మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని సంరక్షించడం అభినందనీయమని, ఎల్లవేళలా అటవీ శాఖ అధికారులందరూ లయన్స్ క్లబ్ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉదారి చంద్రమోహన్, ప్రకాష్ హోల్లా, చిదుర సురేష్, కొండా వేణు మూర్తి, అనంతుల శివప్రసాద్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, డా. విజయ, కోల అన్నారెడ్డి, వల్లాల క్రిష్ణహరి, రేకులపల్లి శశాంక, ఇనుగుర్తి రమేష్, అరికెళ్ల రాజయ్య, గుండోజు లక్ష్మయ్య, దామోదర్, జిల్లా క్యాబినెట్ సభ్యులు, రీజియన్ చైర్మన్లు, జోన్ చైర్మన్లు వివిధ లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.




# కోటిన్నరతో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 22 (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండగలపై చిన్నచూపు చూస్తుందని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆరోపించారు. గణనాథుల నిమజ్జనాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు బిజెపి పాలకవర్గం సన్నద్ధమవుతున్న వేల గణనాథుల నిమజ్జనానికి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో రూ. 65 లక్షల కేటాయించిగా ఈసారి కోటిన్నర రూపాయలు వెచ్చిస్తున్నారని తెలిపారు. చింతకుంట కాల్వకు ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలని గణనాథుల నిమజ్జనానికి సహకరించాలని ఆయన కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608